# ఎండమావులు



ప్రతాప రవిశంకర్

సిగరెట్టు ముట్టించుకొని పొగవదులుతూ ముందుకు కదిలాడు చలపతి అతను ఐదునిమిషాల క్రితమే ప్లాట్‌ఫాం మీదకు వచ్చాడు. గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఇరవై నిమిషాలు ఆలస్యంగా నడుస్తోందని తెలిసింది. అందులో గుంటూరు నించి చలపతి స్నేహితుడు గురుమూర్తి వస్తున్నాడు. అతన్ని రిసీవ్ చేసుకోవడానికి వచ్చాడు చలపతి సరిగ్గా రైలు టైముకు.

ప్లాట్‌ఫారం మీద నడుస్తున్నాడు ఎవరయినా తెలిసినవాళ్ళు కనిపిస్తేగనక హస్కు వెయ్యొచ్చునని ఎవరూ కనిపించలేదు. వెనక్కు మళ్ళుదామనుకుంటూ వుండగా అతనికి బుక్‌స్టాల్ దగ్గిర నిలబడి వున్న ఓ యువతి కనిపించింది.

చలపతి ఆగిపోయేడు. అతనికళ్ళు సంతోషంగా మెరిశాయి. ఆమెను సులభంగానే గుర్తించాడతను ఆమె ఎవరోకాదు అతన్ని ఎంతగానో ప్రేమించిన కామేశ్వరి. ఆమె చేతుల్లో ఓ పసిపిల్లవాడు వున్నాడు. ఆమె పక్కనె సూట్కేసు వుంది.

గబగబా కామేశ్వరి దగ్గిరకు నడిచాడతను. అతను దగ్గిరకు వస్తూండగనే చూసి నవ్వింది ఆమె.

వెంటనే ఏమీ మాట్లాడలేకపోయాడు చలపతి తర్వాత "క్షేమమేనా?" అని అడిగాడతను.

తల వూపింది కామేశ్వరి.

"ఇప్పుడు ఎక్కడా వుండటం?"

"వరంగల్లో"

కామేశ్వరిని పరీక్షగా చూస్తున్నాడతను. ఆమె చాలా మారిపోయినట్లుగా అనిపించిందతనికి. కొంచెం పొడుగయినట్లు, లావు కూడా అయినట్లు, ఏదో పెద్దరికం హటాత్తుగా వచ్చి ఆమెలో చోటు చేసుకున్నట్లు అనిపించింది.

దాదాపు ఏడాదిన్నర క్రితం వరకు తనతో సినిమాలకు, షికారుకు తిరిగిన చలాకీ పిల్ల ఈ రోజు ఓ పసిబాలుని ఎత్తుకుని తన ఎదురుగా నిలుచునేసరికి చలపతికి ఎంతో బాధ కలిగింది.

"నువ్వెక్కడా వుండటం?" అడిగింది కామేశ్వరి

"ఈ వూళ్ళోనే" అన్నాడతను ఆలోచనలనించి తాత్కాలికంగా బయటపడి.

"నువ్వు బాగా లావెక్కావు" నవ్వుతూ అన్నది కామేశ్వరి

"నువ్వు మాత్రం తక్కువా?" అన్నాడతను

"నీ కోరిక తీరిందిగా?"

"ఏమిటి?"

"అదే.. ఎప్పుడూ అనేవాడివి కదూ... నువ్వు ఇంకొంచెం లావయితే బావుంటావు కామేశ్వరీ అని" నవ్వింది

నిజమే అప్పట్లో తను కామేశ్వరిని కలుసుకున్న ప్రతిసారీ అలాగే అనేవాడు... ఆ రోజుల్లో కామేశ్వరి తన సొంతమేననే భావం తనలో వుండేది కాని తీరా తమ విషయం వాళ్ళింట్లో తెలియగానే తన పెళ్ళికి వాళ్ళు అంగీకరించలేదు మరో కులం వాడిని చేసుకోవటానికి వీల్లేదన్నారు. తనతోవచ్చే ధైర్యం కామేశ్వరి చెయ్యలేకపోయింది. ఫలితం ఇప్పుడు పరాయి మనిషిగా తనతో మాటాడుతోంది

ఆలోచిస్తున్నాడు చలపతి

మనిషి మరొకరి సొంతం అయి వుండవచ్చు కాని కామేశ్వరి మనసులో తన ఒక్కడికి మాత్రమే చోటు వుంది అంత గాఢంగా తనని ప్రేమించింది కామేశ్వరి. ఇందుకు నిదర్శనం తన పెళ్ళిరోజు కామేశ్వరి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించటమే అలాంటి కామేశ్వరి యాంత్రికంగా జీవితాన్ని గడుపుతూ ఓ పిల్లాణ్ణి కూడా కన్నది.

"ఏమిటి మాట్లాడవ్? మూగవాడివయిపోయావా ఈ మధ్య?"

ఉలిక్కిపడ్డాడు చలపతి.

"ఇంతకీ పాపా? బాబా?" అడిగాడు.

"బాబే" వాడి ముఖాన్ని చలపతికి చూపుతూ అన్నది కామేశ్వరి.

"అమ్మ నీ పోలికే" అన్నాడు చలపతి.

"అదృష్టవంతుడు" అన్నది నవ్వుతూ.

"ఏం పేరు పెట్టావ్?" తన పేరు పెట్టి వుంటుందేమో అనుకున్నాడు చలపతి.

"అరుణ్ కుమార్" అన్నది.

"అరుణ కుమారా!" ఆశ్చర్యంగా అడిగాడతను.

"అవును... ఎందుకలా అడిగావ్? లేకపోతే నీపేరు పెడతాననుకున్నావా?" నవ్వు

తూనే అడిగినా పరిస్థితికి మొహంమీద బాది పట్టనిపించింది.

“కాదు... వూరికే అలా అడిగాను” అన్నాడతను.

“పెళ్ళి చేసుకున్నావా ?”


“లేదు.”

“ఏం... ఇంకా నన్ను మరచిపోలేదా?” వెంటనే అడిగింది.

ఆశ్చర్యంగా కామేశ్వరి ముఖంలోకి చూశాను చలపతి.


దీని తెలుపుచేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి:

# సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు




ప్రతిసారీ క్రమం తప్పకుండా సూపర్ రిన్ వాడి మీ బట్టలు మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే ఎంతో తెల్లగా ఉతుకుతుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో ఉంది ఉత్తమమైన తెలుపుచేసే శక్తి. దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి.




**మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే మరింత తెలుపు చేసే శక్తి**

హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పాదన.

# పర ప్రశంస

తనయందు ఎన్ని మంచి గుణాలున్నా వాటిని చెప్పుకోకుండా ఉండుట, ఇతరుల యందు గుణలేశమున్నా దానిని గొప్పగా ప్రశంసించుట ఉత్తముల లక్షణమని భర్తృహరి చెప్పిన సుభాషితాలలో ఉన్నది. ఇతరులను ప్రశంసించడం ఉత్తములకే కాకుండా సామాన్యులకు కూడా ఎంతో అవసరం. అయితే లేని గుణాలను ఆరోపించి, స్వార్థం కోసం ఇతరులను ఆకాశానికి ఎక్కించడం ముఖస్తుతి అవుతుంది కాని ప్రశంస కాదు.

పరులను ప్రశంసించడంవల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. యజమాని తన సేవకునికి ఏదైనా ఒక పనిని అప్పగిస్తే — వాడు ఆ పనిని నెరవేర్చిన పిదప "బాగా చేశావు" అని భుజంతట్టి మెచ్చుకుంటే ఆ సేవకుడు తరూనంద భరితుడవుతాడు. ఇంక ఏ పని చెప్పినా, వెంటనే చెయ్యడానికి ఉత్సాహం కలుగుతుంది. అలా చెయ్యకుండా, తాను యజమానుడననీ, ఆ సేవకుడు తన డబ్బు తింటున్నందున చెప్పిన పని చెయ్యవలసినదే అనే అహంకారంతో "ఏదో చేశావులే" అని అంటే సేవకుని ఉత్సాహమంతా నీళ్ళు కారిపోతుంది. ధైర్యం నశిస్తుంది. ఒక విధమైన బలహీనత, నిరుత్సాహం ఏర్పడుతాయి. తర్వాత — యజమాని చెప్పినపనిని వాడు సరిగా చెయ్యలేక పోవచ్చు.

ప్రశంసా వాక్యాలు — పనిని నెరవేర్చే వారికే కాకుండా వినేవారికి కూడా చాలా మధురంగా ఉంటాయి అవి ఇతరులకు ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

మానవునిలో ఉండే దౌర్బల్యాలలో ప్రశంసాభిలాష ఒకటి. ఇతరులు తమ్ము ప్రశంసించడం తమ కిష్టంలేదని కొందరు బయటికి అంటున్నా, మనస్సులో మాత్రం ప్రశంసలు పొందాలనే కోరిక ఉంటుంది. ఇది అందరికీ తెలిసినదే! ఒకర్ని తిడితే నిష్కారణంగా విరోధం కలుగుతుంది. ఒకర్ని ప్రశంసిస్తే అయాచితంగా మైత్రి లభిస్తుంది.



# ధర్మ పథం

**బులుసు వేంకట రమణయ్య**

మనతో కలిసి మెలిసి పని చేసేవారిని ప్రశంసిస్తే, వారివల్ల మనకు ఏలాటి ఉపద్రవమూ కలగదు. ముఖ్యంగా గమనించవలసినదేమిటంటే — గృహస్థ జీవనం సాఫీగా కొనసాగాలంటే — భర్త భార్యను ఆయా పనులలో మెచ్చుకోవడం, భార్య భర్తవల్ల తన పనులు నెరవేర్చుకోడానికి ఆయనను ప్రశంసించడం అవసరం. ఇది పాశ్చాత్యులలో సామాన్యంగా కానవస్తుంది.

అయితే ఒకటి గమనించాలి.

ఉన్న గుణాలను చెప్పి, అభినందిస్తే — ఆ అభినందన సబబుగా తోస్తుంది. లేని గుణాలను ఆరోపించి ప్రశంసిస్తే అది ముఖస్తుతి అవుతుంది.

ముఖస్తుతి ధూర్తుల లక్షణం అని అంటారు. దానికి దూరంగా ఉండాలి ★

---

"నువ్వు అన్నీ మరచిపోయినట్టున్నావు" అన్నాడతను బాధగా.

"మరచిపోలేదు. అన్నీ గుర్తున్నాయి."

"నీకు బాధగా అనిపించడంలేదూ ?"

"ఎందుకు ?"

"మనిద్దరం విడిపోయినందుకు."

నవ్వింది కామేశ్వరి.

అతనికేమీ అర్థంకాలేదు. ఎందుకు ఇలా నవ్వుతుంది...

"ఎందుకు నవ్వుతున్నావ్ ?" చిన్నగా అడిగాడు.

"నీ ప్రశ్నకు నీలో కొంచెం కూడా మార్పు రాలేదు చలపతీ. నీ ప్రశ్ననుబట్టి నువ్వు ఇంకా నా స్మరణే చేస్తూ కూర్చున్నా వనిపిస్తోంది. ఆ వయసు వేరు. ఆ వాతావరణంవేరు. అప్పటి ప్రేమలో కేవలం ఆవేశం తప్పించి మరేమీ వుండదు. ఆకర్షణకు మరోపేరు ప్రేమ. ఓ వ్యక్తిని ప్రేమించటానికి కావలసిన అర్హతలకీ, పెళ్ళి చేసుకోవటానికి కావలసిన అర్హతలకీ, ఎంతో భేదంవుంది. ఆ ఆవేశంనించీ, ఆకర్షణనించీ కొంచెం దూరంవెళ్ళి ఆలోచిస్తే నిజం తెలుస్తుంది. పువ్వులమీద పడిన మంచు ఎంతవరకు నిలుస్తుందంటావ్ ? సూర్యుడి వేడి తగలగానే కనిపించకుండా పోతుంది. ఆరోజు నీకోసం ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయం తల్చుకుంటే నాకు ఇప్పటికీ సిగ్గుగా అనిపిస్తుంది."

శిలా ప్రతిమలా ఐపోయేడు చలపతి. అతనికి మాట రాలేదు. 'ఈ జీవితం నీకే అంకితం చలపతీ. నా హృదయంలో ఉండేది నువ్వే.. నేను నీ దాన్ని...' అని ఏన్నో సార్లు తనతో అన్న కామేశ్వరేనా ఇప్పుడు ఈ మాటలు మాట్లాడింది

అతని ఎదురుగా నిలుచున్న కామేశ్వరి ఎంతో ఎత్తుగా ఎదిగిపోయినట్టనిపించింది చలపతికి ఇక అక్కడ నిమిషం కూడా నిలువలేక పోయేడు. అంతలోనే ప్లాట్‌ఫారం మీదికి వచ్చింది గోల్కొండ ఎక్స్‌ప్రెస్. "నమస్తేను కామేశ్వరీ" అని గబగబా జనంలో కలిసిపోయాడు చలపతి.

నవ్వుకుంది కామేశ్వరి. అతను తనమీది ప్రేమకొద్దీ మరో మనిషిని పెళ్ళి చేసుకోలేక పోతున్నాడని గ్రహించిన కామేశ్వరి తన మీద అతనికి వున్న అభిప్రాయాన్ని పోగొట్టటానికే అలా మాట్లాడిందనీ, కామేశ్వరి కొడుకు పేరు చలపతేననీ— చలపతికి ఎలా తెలుస్తుంది ? ●